ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05-10-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 7 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ ఛార్జీలను UIDIA రద్దు చేసింది.

2. మన దేశం విజ్ఞానానికి, నైపుణ్యానికి కేంద్రమని - మేధో సంపత్తి మనకున్న అతి పెద్ద బలమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

3. గోవా ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకం 'మహాజే ఘర్ యోజన ' ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు.

4. ఐసీసీ మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో ఈరోజు జరిగే మ్యాచ్ లో భారత్... పాకిస్థాన్‌తో తలపడుతుంది.

UIDAI

7 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ ఛార్జీలను UIDIA రద్దు చేసింది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ వయస్సు వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ ఛార్జీల మినహాయింపు ఈ నెల 1 నుండి అమల్లోకి వచ్చిందని , ఇది ఒక సంవత్సరం పాటు అమలులో ఉంటుందని తెలిపింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా సుమారు 6 కోట్ల మంది పిల్లలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపింది.

NSD

**REV PM- YOUTH SCHEME**

యువజనుల నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడే 62 వేల కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ పథకాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న ప్రారంభించారు. దీనివల్ల దేశవ్యాప్తంగా యువజనులకు విద్యా, నైపుణ్యం, ఔత్సాహిక పారిశ్రామిక అవకాశాల్లో నిర్ణయాత్మకమైన ప్రోత్సాహం లభిస్తుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ల లో జరుగుతున్న కౌశల్ దీక్షాన్త్ సమారోహాలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో నైపుణ్యం అనేది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం భవిష్యత్తుకు నేతృత్వం వహించే విధంగా యువశక్తిని సన్నద్ధం చేస్తోందని, నైపుణ్యాల అభివృద్ధి పైన సృజనాత్మకత పైన దృష్టి సారిస్తుందని చెప్పారు. మన దేశం విజ్ఞానానికి నైపుణ్యానికి కేంద్రమని మేధో సంపత్తి

మనకున్న అతి పెద్ద బలమని ప్రధానమంత్రి అన్నారు. ఐటిఐలు కేవలం పారిశ్రామిక విద్యా కేంద్రాలే కాదని ఆత్మనిర్భర్ భారత్ కు శిక్షణ కేంద్రాలని మోదీ పేర్కొన్నారు.

BYTE

NSD

AGGRICULTURE

ప్రపంచ ఆహారంగా గుర్తింపు పొందిన బీహార్ **మఖానాను యూరప్,** ఇతర **ఆసియా దేశాలకు** కూడా ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. పాట్నాలో నిన్న జరిగిన మఖానా ఉత్సవంలో మాట్లాడుతూ మంత్రి.. ఆఫ్రికా దేశాలకు కూడా మఖానా ఎగుమతి చేయడానికి ఒక **ఒప్పందం** కుదిరినట్లు తెలిపారు. మఖానా అనేది కేవలం బీహార్‌కు గర్వకారణం మాత్రమే కాద ని, **భారతీయ సంస్కృతి , విలువలు, రైతుల కష్టానికి** చిహ్నం అని చౌహాన్ అన్నారు. బీహార్ మఖానాకు ప్రపంచ గుర్తింపు లభించేలా చూసేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ **సాధ్యమైన అన్ని విధాలుగా సహకారం** అందిస్తుందని కూడా మంత్రి హామీ ఇచ్చారు.

NSD

FASTAG AMENDMENT

2008 జాతీయ రహదారుల రుసుము రేట్లు నిర్ధారణ వసూలు నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించింది. కొత్త నిబంధన ప్రకారం సరైన ఫాస్ట్ ట్యాగ్ లేకుండా టోల్ ప్లాజాలోకి ప్రవేశించే వాహనాలకు రెట్టింపు రుసుము విధిస్తారు. నగదులో

చెల్లించే వాహనదారులు రెట్టింపు చెల్లించవలసి ఉంటుందని యూపీఐ ద్వారా చెల్లించే వాహనదారులు 1.25 రెట్ల రుసుము చెల్లించవలసి ఉంటుందని నిబంధనలో పేర్కొన్నారు.

NSD

AMIT SHAH-GOA VISIT

గోవా ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకం 'మహాజే ఘర్ యోజన ' నుకేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న ప్రారంభించారు. ప్రభుత్వ, కమ్యూనిటీ భూముల్లో నిర్మించిన ఇళ్లను క్రమబద్ధీకరించి , అందులో దీర్ఘకాలంగా నివసిస్తున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా గోవా జనాభాలో దాదాపు సగం మందికి ప్రయోజనం చేకూరుతుందని అమిత్ షా అన్నారు. ఈ సందర్భంగా, అమిత్ షా 2,452 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపాద నాయక్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

NSD

WOMEN'S CRICKET

ఐసీసీ మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో ఈరోజు జరిగే మ్యాచులో భారత్... పాకిస్థాన్‌తో తలపడు తుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. తమ తొలి మ్యాచ్‌లో శ్రీలంకను డీఎల్ఎస్ పద్ధతి ద్వారా 59 పరుగుల తేడాతో ఓడించిం ది. పాకిస్థాన్‌కు మాత్రం టోర్నీలో ఎదురుదెబ్బ తగిలింది. వారు తమ మొదటి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

NSD

NEW ODI TEAM

ఆస్ట్రేలియాలో జరగనున్న మూడు మ్యాచ్ ల వన్డే క్రికెట్ సిరీస్ కు రోహిత్ శర్మ స్థానంలో భారత నూతన కెప్టెన్ గా శుభ్ మాన్ గిల్ ని నియమించారు. వన్ డే జట్టుకు గిల్ నేతృత్వం వహించడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు టెస్ట్ మ్యాచ్ లకు, టి20 మ్యాచ్ లకు నేతృత్వం వహించారు. వన్డే మ్యాచ్ ల అనంతరం ఐదు మ్యాచ్ ల టి20 సిరీస్ కు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు భారత జట్టును ప్రకటించింది.

NSD

WORLD PARA ATHLETICS

న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 2025 నిన్నటి వరకు భారత్ మూడు పతకాలు సాధించింది. దీంతో , మొత్తం పతకాల సంఖ్య 18కి చేరింది. ఇందులో ఆరు స్వర్ణాలు, ఏడు రజతాలు, ఐదు కాంస్యాలు ఉన్నాయి. ఛాంపియన్‌షిప్‌ల చరిత్రలో భారతదేశానికి ఇదే ఉత్తమ ప్రదర్శన కావడం విశేషం. గతంలో జపాన్‌లోని కోబ్‌లో జరిగిన పోటీల్లో భారత్ ఆరు స్వర్ణాలు, ఐదు రజతాలు , ఆరు కాంస్యాలతో కలిపి మొత్తం 17 పతకాలు సాధించింది. ఈసారి దానిని అధిగమించింది.

NSD

వాతావరణం

ఈరోజు ఉత్తర బీహార్ , ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వారం అంతా ఈశాన్య భారతదేశంలో భారీ వర్షాలు కురుస్తాయని IMD తెలిపింది. తమిళనాడు, కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇటువంటి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో వాయువ్య భారత్ లో కూడా వర్షపాతం పెరుగుతుందని వాతావరణ శాఖ సూచించింది.

NSD

JAPAN QUAKE

గత అర్ధరాత్రి జపాన్ లో తీవ్ర భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 6.0గా నమోదైంది. భూమి లోపల 50 కిలోమీటర్ల లోతులో ఈ భూ ప్రకంపన కేంద్రం ఉందని NCS తెలిపింది. ఇటీవలి కాలంలో సంభవించిన ప్రధాన భూకంపాలలో 2024 నోటో భూకంపం , 2011 తోహోకు భూకంపం , సునామీ , 2004లో చుయెట్సు భూకంపం, 1995 నాటి గ్రేట్ హాన్షిన్ భూకంపం ఉన్నాయి.

NSD

Election

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల కమిషన్ ఈరోజు పాట్నాలో ఆదాయపు పన్ను శాఖ , ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ , బ్యాంకులు, రైల్వేలు, విమానాశ్రయాలు మాదకద్రవ్యాల నియంత్రణ బ్యూరో అధికారులతో సమావేశం అవుతుంది. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలను పరిశీలించడానికి ఎన్నికల కమిషన్ బృందం రెండు రోజుల పాటు బీహార్‌లో పర్యటించింది. కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల నోడల్ అధికారులు , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ప్రధాన కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులతో కూడా ఈసీ బృందం సమావేశం నిర్వహించనుంది.

NSD